అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లా కాశినగర్‌కు చెందిన సౌజన్య(37) అవివాహిత. గడిచిన కొన్ని సంవత్సరాలుగా బేగంపేట బీఎస్ మక్తాలో నివాసముంటూ ఓ ప్రైవేట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇటీవల స్వస్థలానికి వెళ్లొచ్చింది. ఇంట్లో నుంచే పనిచేస్తోంది. మంగళవారం ఆమె సోదరుడు చైతన్య పలుమార్లు ఆమె మొబైల్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. అనుమానంతో సమీపంలో ఉండే స్నేహితుడికి ఫోన్ చేసి విషయాన్ని తెలుపగా ఆతను వెంటనే ఆమె ఉంటున్న ఇంటికి వెళ్ళాడు. పలుమార్లు ఆమెను పిలిచినా, ఫోన్ చేసినా, తలుపు తట్టినా స్పందించలేదు. స్థానికులతో కలిసి బలవంతంగా తలుపులు తెరవగా ఆమె చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే పోలీసులకు, చైతన్యకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బుధవారం నగరానికి చేరుకున్న మృతురాలి సోదరుడు చైతన్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఆమె స్వస్థలానికి తరలించారు.

భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి చెందాడు. ఈసంఘటన మంగళవారం రాత్రి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ షరీఫ్, స్థానికులు డిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడ వెల్లంగి ప్రాంతానికి చెందిన ఎన్.రాజు(37) కుటుంబ సభ్యులతో కలిసి కొంతకాలం క్రితం నగరానికి వలసొచ్చాడు. ఖైరతాబాద్ గాంధీనగర్‌లో ఉంటూ మేస్త్రీ పనిచేస్తున్నాడు. ఎప్పటిలానే మంగళవారం ఎల్లారెడ్డిగూడలోని తిరుమల అపార్ట్‌మెంట్‌లో పనికి వెళ్లాడు. ఎనిమిదో అంతస్తులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. తలకు, శరీరంలోని వివిధ భాగాల్లో గాయాలు కాగా స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. మృతిడి తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి పట్టివేత


పోలీసుల అదుపులో నిందితుడు, స్వాధీనం చేసుకున్న గంజాయి

అమీర్‌పేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై అమీర్‌పేట ఎక్సైజ్ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇటీవల ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పటేల్ బానోత్ రూట్ వాచ్ చేస్తూ గంజాయి విక్రయించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం బోరబండ బస్టాప్‌లో బైక్‌పై అనుమానాస్పదంగా కుర్చున్న యువకుడిని అదుపులోకి తీసుకుని ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా బ్యాగ్‌లో 5కిలోల ఎండు గంజాయి లభించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రహ్లాద్ గుప్తాగా గుర్తించారు. ఇతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ పటేల్ బానోత్ వెల్లడించారు. ఏ వ్యక్తి అయినా నార్కోటిక్ సబ్‌స్టెన్సీలను విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు మాధవరెడ్డి, గోపాల్, కానిస్టేబుల్ చారి పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

అడ్డగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మధ్యరాత్రి ఒంటరిగా వెళ్తున్న వ్యక్తుల నుంచి సెల్‌ఫోన్ దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ పిస్తా హౌజ్‌లో పనిచేస్తున్న రోషన్ కుమార్ గుప్తా ఈనెల 23న మధ్యరాత్రి డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద వెనుక నుంచి ఆటోలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి సెల్‌ఫోన్ లాక్కెల్లారు. వెంటనే బాధితుడు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో వరుస ఫిర్యాదులు రావడంతో గోపాలపురం పోలీసులు ఈనెల 25న రాత్రి సమయంలో చిలకలగూడ చౌరస్తాలో వాహనాల తనిఖీలో భాగంగా ఆటోలో ఉన్న జగద్గిరిగుట్టకు చెందిన కొంగటి జాన్సన్(20), అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ సోహెల్(20)పై అనుమానం రావడంతో ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించడంతో సెల్‌ఫోన్ దొంగతనాలు చేస్తామని చెప్పారు. ఈ ఇద్దరే కాకుండా మరో ఐదుగురు గ్యాంగ్‌లో సభ్యులుగా ఉన్నట్టు విచారణలో తేలింది. ఈ గ్యాంగ్ సభ్యులు సికింద్రాబాద్ క్లాక్ టవర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, బాలనగర్, ఫతేనగర్ బ్రిడ్జి, బాలానగర్, బేగంపేట్ ఏరియాలో సెల్‌ఫోన్ దొంగతనాలు చేస్తామని విచారణలో వెల్లడి కావడంతో మరో ఐదుగురు నిందితుల కోసం పోలీసులు వాకబు చేస్తున్నారు. నిందితుడిలో ఒకడైన కొంగటి జాన్సన్ 2012లో పోక్సో కేసులో జైలుకు వెళ్లినట్టు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక సెల్‌ఫోన్‌తో పాటు సైబరాబాద్ ఏరియాలో దొంగలించిన ఐదు సెల్‌ఫోన్‌లను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

టీఎస్ ఎప్‌సెట్‌కు ఏపీలో పరీక్షా కేంద్రాల పెంపు

హైదరాబాద్ సిటీ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్‌కు ఆంధ్రప్రదేశ్‌లో పరీక్షా కేంద్రాలను పెంచినట్టు అధికారులు తెలిపారు. టీఎస్ ఎప్‌సెట్‌కు ఈ ఏడా ది ఏపీలో పరీక్షా కేంద్రాలను భారీగా తగ్గించడంపై 'ఎప్‌సెట్‌కు ఏపీలో తగ్గిన పరీక్షాకేంద్రాలు' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి టీఎస్ ఎప్‌సెట్ ఉన్నతాధికారులు స్పందించారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎప్‌సెట్‌కు ఏపీలో తగినన్ని పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయాలని, ఏపీ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సెట్ నిర్వహణ బాధ్యత చేపట్టిన జేఎన్‌టీయూ అధికారులను ఆదేశించారు. ఏపీలోని విశాఖపట్నం జోన్ పరిధిలో విజయనగరం, విజయవాడ జోన్ పరిధిలో మచిలీపట్నం, గుడ్లవల్లేరు, గుంటూరు జోన్ పరిధిలో నర్సరావుపేట, తిరుపతి జోన్ పరిధిలో మదనపల్లి, కర్నూలు జోన్ పరిధిలో నంద్యాల, అనంతపురం పట్టణాల్లో అదనంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏపీ అభ్యర్థుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు అవసరమైతే మరో 10 వేలమంది అభ్యర్థులకు సరిపడేలా మరికొన్ని పరీక్షా కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి ఉంచాలని టీసీఎస్ సిబ్బందికి జేఎన్‌టీయూ అధికారులు సూచించా రు. కొత్త పరీక్షాకేంద్రాల ఏర్పాటుతో సుమారు 8,500 మంది అభ్యర్థులు వారి నివాస ప్రాంతాలకు సమీపంలో పరీక్షా కేంద్రాలను ఎంచుకునేందుకు వీలు ఏర్పడింది. పరీక్షా కేంద్రాలను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అక్కడి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టెట్ అర్హత పరీక్ష ఫీజును తగ్గించాలి


మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేస్తున్న స్వామి గౌడ్

తార్నాక, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ అభ్యర్థుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) అర్హత పరీక్ష ఫీజును తగ్గించాలని కోరుతూ బుధవారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామిగౌడ్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ గతంలో టెట్ అర్హత పరీక్ష ఫీజు ఒక పేపర్‌కు రూ.200 ఉండగా, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రూ.1000కి పెంచిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల బడుగు బలహీనవర్గలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులపై ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి టెట్ అర్హత పరీక్షా ఫీజును తగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు సురేష్, రాజేందర్, బద్రి, రాజశేఖర్, మహేష్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలు రంగు మారుతున్నయ్..

- నీరు తాగి అస్వస్థతకు గురవుతున్న బస్తీ వాసులు
- బట్టల డ్రైక్లినింగ్ దుకాణాల నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణం
- బోరులో పోయడం వల్ల కలుషితం
- జీహెచ్ఎంసీ, పోలీసులకు ఫిర్యాదు చేసిన నూర్‌నగర్ వాసులు

బంజారాహిల్స్ మధ్యలో ఉన్న బస్తీ అది. చుట్టూ వ్యాపార సముదాయాలు పెరగడంతో బస్తీకి మంచి ప్రాధాన్యం వస్తుందని అందరూ ఆనంద పడ్డారు. కానీ ఇప్పుడు ఇదే బస్తీ వాసులకు శాపంగా మారింది. వ్యాపార సముదాయాల నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ నీరు వినియోగించడం వల్ల స్థానికులు అనారోగ్యం బారిన పడుతున్నారు.


రంగు మారిన బోర్ నీరు

బంజారాహిల్స్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 10నూర్ నగర్ బస్తీలో బట్టల దుకాణాలు, ఫ్యాషన్ దుకాణాలు వెలిశాయి. ప్రతి నిత్యం కొనుగోలు దారులతో ఈ ప్రాంతం సందడిగా ఉంటుంది. ఇక్కడి వరకు బాగానే ఉంది. కానీ బట్టలకు డై (రంగు మార్చే విధానం)తోనే అసలు సమస్య మొదలవుతుంది. డై వ్యర్థాలు భూగర్భంలోకి ఇంకి జలాలు కలుషితంగా మారుతున్నాయి. స్థానికంగా ఏ బోర్‌లో నీరు చూసినా రంగుల మయంగా కనిపిస్తున్నాయి.

నిర్లక్ష్యమే కారణం

ప్రతి నిత్యం వందలాది దుస్తులు డై నిమిత్తం ఇక్కడికి వస్తుంటాయి. రంగు మార్చేందుకు వ్యాపారులు కెమికల్స్‌ను ఉపయోగిస్తుంటారు. ఈ కెమికల్ నీటిని జాగ్రత్తగా బయటకు పంపించాల్సి ఉంటుంది. కాని ఇక్కడ కొంత మంది వ్యాపారులు వ్యర్థ జలాలను తమ వ్యాపార సముదాయాలకు సమీపంలో ఉన్న పాడైపోయిన బోరు గోతిలో పోస్తున్నారు. ఈ నీరు కిందకు వెళ్లి భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే జరగగా స్థానికులు పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వ్యాపారులు మరో మార్గంలో వ్యర్థాలను బయటకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమస్య మరో సారి తెర మీదకు వచ్చింది. బస్తీకి చెందిన ముగ్గురు పిల్లలు ఇప్పటికే అనారోగ్యం బారిన పడి ఆస్పత్రి పాలయ్యారు. స్థానికులు జీహెచ్ఎంసీ, బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూగర్భ జలాలను కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


రంగు మారిన బోర్ నీరు

అనారోగ్యం బారిన పడుతున్నారు



బోర్ వేయగానే రంగు నీరు వస్తుంది. నలుపు, నీలం, పసుపు రంగులో నీరు వస్తున్నాయి. రంగు లేకపోయినప్పటికీ నీరు మాత్రం కలుషితం అవుతున్నాయి. బస్తీవాసులు తెలియక ఈ నీటిని వంట చేసేందుకు వినియోగిస్తుండడంవల్ల అనారోగ్యం బారిన పడుతున్నారు. నాలుగు రోజుల్లో ముగ్గురు పిల్లలు అనారోగ్యానికి గురయ్యారు. స్థానిక ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నాం.

- వి. శ్రీనివాస్, స్థానికుడు

వ్యాపారులు తీరు మార్చుకోవడం లేదు



డై వ్యాపారుల కారణంగా బోర్ జలాలు రంగు మారుతున్నాయి. ఇదే విషయంపై వ్యాపారులకు అనేక మార్లు చెప్పాం. వారు తీరు మార్చుకోవడం లేదు. కనీసం మా విజ్ఞప్తిని పట్టించుకోవడం లేదు. వ్యాపారులు మారకపోతే తమ బస్తీ మనుగడ సాధించడం కష్టం అవుతుంది. కలుషిత జలాలు వస్తుండడంతో స్థానికులు చాలా మంది బోర్‌ను వాడడం మానేశారు. జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- సుబ్బారావు, స్థానికుడు

ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశం మోచి

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులడు బైరి వెంకటేశం మోచి డిమాండ్ చేశారు. సమితి ఆధ్వర్యంలో బుధవారం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను గాంధీభవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని బైరి వెంకటేశం మోచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెనుకబడ్డ ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పదేళ్లుగా అనేక పోరాటాలు చేయడంవల్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాబినెట్ సమావేశంలో అన్ని అభివృద్ధి చెందిన కులాలకు 37 కార్పొరేషన్‌లు ప్రటించినప్పటికీ అందులో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళితుల్లో మాల, మాదిగ, ఉపకులాలకు మూడు కార్పొరేషన్లు కాకుండా మళ్ళీ ఉమ్మడిగా ఒకే ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ వెంటనే ప్రటించాలన్నారు. ఆయన వెంట సమితి నాయకులు నర్సింగ్ మోరె, మహేందర్ దుర్గే, వేణు ఉన్నారు.

రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాల నుంచి పోటీ

- ఏఐఎంఈపీ అధ్యక్షురాలు నౌహీరా షేక్
- మొదటి జాబితా విడుదల



మాట్లాడుతున్న ఆల్ ఇండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ అధ్యక్షురాలు నౌహీరా షేక్

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా పలు దశల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు వందల ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్నామని, తెలంగాణ 17పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతున్నామని ఆల్ ఇండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ(ఏఐఎంఈపీ) జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ నౌహీరా షేక్ తెలిపారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ మాస్క్, నాయకులతో కలిసి రాష్ట్రంలోని ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థుల తొలి జాబితాను ఆమె విడుదల చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి తాను స్వయంగా పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు. చేవెళ్ల నుంచి ఇమామ్ హుస్సేన్, వరంగల్ నుంచి నవ్య, ఖమ్మం నుంచి శామ్యూల్, మెదక్ నుంచి రామచందర్ బరిలో ఉంటారని ఆమె తెలిపారు. ఈసమావేశంలో అయేషా మున్నిసా, ఎండీ సాబేరా, రుద్రస్వామి, ఐజాక్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు నిర్మాణ పనులను నిలిపివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం భూమిలో నిర్మించనున్న రాష్ట్ర హైకోర్టు భవన నిర్మాణ పనులను వెంటనే ఆపివేయాలని ఏబీవీపీ రాష్ట్రకార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు శ్రీనాథ్, పృథ్వీ, కళ్యాణితో కలిసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా గడవకముందే వ్యవసాయ విశ్వవిద్యాల యం అస్తిత్వం దెబ్బతినేలా, మనుగడ కోల్పోయేలా, యూనివర్సిటీకి చెందిన 100ఎకరాల భూమిని హైకోర్టు నూతన భవనానికి కేటాయి స్తూ జీవో నెంబర్ 55ను విడుదల చేసిందన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొంటున్నారనే సమాచారం మేరకు ఆయనను అగౌరవపరిచేలా ఎటువంటి కార్యక్రమాలు తీసుకోరాదని, శంకుస్థాపనను అడ్డుకునే నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నామన్నారు. జీవో 55ను రద్దు చేయాలని, పనులను నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు.

నలుగురు గొలుసు దొంగల అరెస్ట్

పేట్‌బషీరాబాద్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): వృద్ధురాలిని కిడ్నాప్ చేసి ఒంటిపై ఉన్న నగలను దోచుకున్న పాత నేరస్తులైన భార్యాభర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏసీపీ రాములు, సీఐ విజయవర్ధన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహరాజుతో కలిసి విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. బోడుప్పల్ పీర్జాదిగూడ, మాధురికాలనీకి చెందిన దండుగుల మల్లేష్, లక్ష్మీ దంపతులు. వీరిది బోడుప్పల్‌లో కూరగాయల వ్యాపారం. వీరిద్దరూ మద్యం, కల్లుకు బానిసై చెడువ్యసనాలకు అలవాటు పడ్డారు. వచ్చే సంపాదన సరిపోకపోవడంతో దొంగతనాలు చేస్తున్నారు. వీరిపై 2016, 2022లో తిరుమలగిరి పీఎస్‌లో కేసులు నమోదయ్యాయి. ఈనెల 22న కుత్బుల్లాపూర్, జయరామ్‌నగర్‌లోని కల్లు కంపౌండ్‌లో కల్లు తాగుతున్న లింగిత భూదేవి(61) వృద్ధురాలి మెడలోని బంగారం చూసి ఆమెతో మాటలు కలిపారు. ఈ క్రమంలో వారు తెచ్చుకున్న వ్యాన్‌లో వృద్ధురాలిని ఎక్కించుకొని జవహర్ నగర్ నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి ఒంటిపై ఉన్న 1.4 గ్రాముల చెవి దిద్దులు, ఒక గ్రామ్ ముక్కు పుడక, 13 తులాల వెండి పట్టీలను తీసుకొని, వృద్ధురాలిని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. మత్తు నుంచి తేరుకున్న వృద్ధురాలు ఈనెల 24న కుటుంబసభ్యులతో కలిసి పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి బోడుప్పల్‌లోని వారి ఇంట్లో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు.

● మహిళ మెడలో..

శ్రీకాకుళం జిల్లాకు చెందిన వెంకటరమణ (28), సంతోష్ కుమార్(27) స్నేహితులు. వీరిద్దరూ కొంపల్లిలోని వసతి గృహంలో ఉంటూ దొంగతనాలకు అలవాంటు పడ్డారు. ఈనెల 21న అల్వాల్‌లోని వేంటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లొస్తున్న గాయిత్రి వెంట బైక్‌పై వెంబడించి మెడలో ఉన్న 3.7 తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. గాయిత్రి అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి వెంకటమరణ, సంతోష్‌కుమార్‌ను శ్రీకాకుళం జిల్లాలో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దొంగిలించిన 3.7తులాల బంగారు గొలుసు, బైక్, రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

భుజంగరావు కన్నుమూత



బంజారాహిల్స్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ మొదటి కార్యదర్శి(1986-1997) ఇనగంటి భుజంగరావు వయోభారంతో డల్లాస్‌లో కన్ను మూశారు. ఆయన జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శిగా 1979నుంచి 1982 వరకు సేవలందించారు. జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి కీలకంగా వ్యవహరించారు. పాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థులు, పాఠశాల నిర్వాహకులు శ్రద్ధాంజలి ఘటించారు.


అన్వర్ సాదత్‌కు పండ్లు తినిపిస్తున్న షేక్ జాఫర్

ఎంఐఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్

బంజారాహిల్స్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఎంఐఎం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడలో బుధవారం ఇఫ్తార్ విందు ఏ ర్పాటు చేశారు. స్థానిక మసీదులో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పండ్లతో ఉప వాసాలు విరమించారు. కార్యక్రమంలో ఎంఐఎం జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి అన్వర్ సాదత్, శ్రీనగర్‌కాలనీ అధ్యక్షుడు షేక్ జాఫర్, అహ్మద్, సలీం తదితరులు పాల్గొన్నారు.


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు

ఆలయం హుండీ లెక్కింపు

సనత్‌నగర్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ హనుమాన్ మందిరంలో 50రోజుల పాటు భక్తులు స్వామివారి హుండీలో వేసిన ఆదాయం రూ.3,21,865 వచ్చినట్టు ఆలయ అధికారి శ్రీనివాస్ రాజు తెలిపారు. ఆలయ సముదాయంలో ఉన్న 20హుండీల్లో వచ్చిన కానుకలను బుధవారం లెక్కించారు. ఎండోమెంట్ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, శ్రీనివాస్‌గౌడ్, రవీంద్రాచార్యులు, రూపాంజల్‌శర్మ, గోపాల్‌జోషి, శివ, ప్రసాద్, సుదర్శనా చార్యులు పాల్గొన్నారు.

ఎవ్వరిదీ పాపం? నాటిక ప్రదర్శన


నాటికలోని సన్నివేశం

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): సైఫాబాద్‌లోని ఏజీ కార్యాలయం ఆరుబయలు రంగస్థలంలో తెలుగు నాటక సమితి ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా బుధవారం ఎవ్వరిదీ పాపం? నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక ప్రేక్షకులకు అమితంగా ఆకట్టుకుంది. ఒక ఫ్లాట్‌లో నివాసం ఉంటూ హత్యకు గురైన ఓ ఒంటరి మహిళ చుట్టూ అల్లబడిన కథ ఇది. ఒక ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు రంగంలోకి దిగి అనుమానితులను విచారించి, కేసును ఛేదించి అసలు నేరస్తుడిని అరెస్టు చేయడంతో నాటిక ముగుస్తుంది. నందిరాజు పద్మలత జయరాం రచించగా, మంజునాథ్ దర్శకత్వం వహించారు. ఏజీ ఉద్యోగులు నాటికను తిలకించారు. సమితి అధ్యక్షులు బీవీ వరలక్ష్మి, ఎస్.ఎల్.జే రాణి, వై.అచ్యుతరావు, సుధారాణి, పెరుమాళ్ల, వి.పద్మనాభన్ తదితరులు పాల్గొన్నారు.

దానం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

● మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్

న్యూఢిల్లీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేశాకే ఎంపీగా పోటీ చేయాలని పంజాగుట్ట మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజు యాదవ్ డిమాండ్ చేశారు. దానం కోవర్టును కాదని నిరూపించుకోవాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. బుధవారం, తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజుయాదవ్ మాట్లాడుతూ.. పార్టీలు మారి వచ్చిన దానం గెలిచాక పార్టీ మారబోరన్న గ్యారెంటీ లేదన్నారు. దానం బలమైన నేత అనుకుని కాంగ్రెస్ హైకమాండ్ టికెట్ ఇచ్చిందని, కానీ ఆయన బలమైన నేత కాదన్నారు. వేరే పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీ ఎంపీ టికెట్‌పై ఎలా పోటీ చేస్తారని నిలదీశారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్‌కి ఫిర్యాదు చేశినట్టు తెలిపారు. దానంపై అనర్హత కోసం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.


సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను కలిసి అభినందిస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు భవానీశంకర్ - బంజారాహిల్స్, మార్చి 27(ఆంధ్రజ్యోతి)

ఏప్రిల్ 2లోగా జేఎన్‌టీయూ ఫస్టియర్ ఫలితాలు

హైదరాబాద్ సిటీ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఫస్టియర్ సెమిస్టర్ ఫలితాలను ఏప్రిల్ 2వ తేదీలోగా ప్రకటిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహారెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఇటీవల కాలేజీలో పనిచేస్తున్న సాంకేతిక సిబ్బంది అకస్మాత్తుగా మానేయడంతో ఫలితాల వెల్లడిలో కొంత జాప్యం ఏర్పడిందని తెలిపారు. అలాగే, ఫస్టియర్ ఫలితాలను ప్రకటించిన వారం రోజుల్లోగా సెకండియర్ ఫలితాలు వెల్లడిస్తామని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

జేఎన్‌టీయూలో మెగా వైద్య శిబిరం

హైదరాబాద్ సిటీ: జేఎన్‌టీయూ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి విద్యార్థులు, ఉద్యోగుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో వివిధ ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన నేత్ర, దంత, హృద్రోగ నిపుణులు వర్సిటీ సిబ్బందికి, విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు.

కొత్తగూడ ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ: సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ ని యంత్రణ కోసం కొత్తగూడ ఫ్లైఓవర్ పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హఫీజ్‌పేట నుంచి గచ్చిబౌలికి వెళ్లే వాహనదారులను సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వర కు అనుమతిస్తారు. బొటానికల్ గార్డెన్ వైపు నుంచి ఆర్టీఏ కార్యాలయం వైపునకు, జయభేరి నెక్సా గచ్చిబౌలి నుంచి హఫీజ్‌పేట వైపునకు వెళ్లే వాహనాలను ఫ్లైఓవర్ పైకి అనుమతిస్తారు.

'ఫొటో జర్నలిస్టులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

బర్కత్‌పుర, మార్చి 27(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ఫొటో జర్నలిస్టులపై దాడులు పత్రికా స్వేచ్ఛపై దాడేనని రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు అనుమళ్ల గంగాధర్, ప్రధానకార్యదర్శి కేఎస్ హరి ఆరోపించారు. ఢిల్లీలో ఫొటో జర్నలిస్టులపై దాడిచేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్న నిరసననలను ఫొటో జర్నలిస్టులు కవర్ చేస్తుండగా ఢిల్లీ పోలీసులు అకారణంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ వద్ద ఫొటో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గాయపడిన ఫొటో జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శనలో సంఘం కోశాధికారి కె. అనిల్‌కుమార్, కార్యవర్గసభ్యులు నక్కా శ్రీనివాస్, ఎండీ అలీముద్దీన్, నాయకులు జి.బాలస్వామి, సయ్యద్ మజార్, జనార్దన్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

'హిందువులపై దాడులను సహించబోం'

బర్కత్‌పుర, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడులు, దౌర్జన్యాలను సహించబోమని బజరంగ్‌దళ్ హెచ్చరించింది. మతమార్పిడి, లవ్ జిహాద్, దేవాలయ భూముల కబ్జా, గో హత్య వంటి హిందూ వ్యతిరేక కార్యక్రమాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేసింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి పండరీ నాథ్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడారు. చెంగిచెర్ల పిట్టలబస్తీలో గిరిజనులపై ఓ వర్గం దాడిచేసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే బాధితులపైనే పోలీసులు దాడిచేసి రిమాండ్‌కు తరలించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చీకటి అధ్యాయమని ఆరోపించారు.



రసూల్‌పుర గన్‌బజార్‌లో జరిగిన ఇఫ్తార్ విందుకు హాజరైన కేటీఆర్‌తో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నివేదిత తదితరులు

కంటోన్మెంట్‌లో ఇఫ్తార్ విందుకు హాజరైన కేటీఆర్

బోయిన్‌పల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రసూల్‌పురలో 313 యువసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీమంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ క్రిశాంక్, బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గజ్జెల నాగేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండ్లు తినిపించారు. అంతకు ముందు రసూల్‌పురలోని పలు నివాసాలకు వెళ్ళి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ వెంకట్‌రాములు, కాలేజ్ డైరెక్టర్ రెవ.ఫాదర్ యెరువా బాలరెడ్డి తదితరులు

విద్యార్థులు ఆదర్శంగా ఉండాలి

- ఫార్మసీ విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన
- నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

రెజిమెంటల్‌బజార్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. బుధవారం సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ కాలేజ్ ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థులకు నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల సంఘటనల సీసీ ఫుటేజీలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం ఆడిటోరియం నుంచి సంగీత్ కూడలి వరకు ప్లే కార్డులు ప్రదర్శిస్తు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రాములు, కాలేజ్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరెడ్డి, ప్రిన్సిపాల్ మురళీధర్‌రావు, ఎన్‌వైకెఎస్ స్టేట్ డైరెక్టర్ ఏఆర్ విజయరావు, రాజేష్, శ్రావణి, ఎస్సై సతీష్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డుమెంబర్ జె.రామకృష్ణ

మల్కాజిగిరిలో ఈటల విజయం ఖాయం

మారేడుపల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విజయం ఖాయమని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ అన్నారు. బుధవారం మహేంద్రహిల్స్‌లో ఎన్నికల ప్రచార రథాలను బీజేపీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... మల్కాజ్‌గిరి పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ జె.వి.నర్సింగరావు, కంటోన్మెంట్ అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, అసెంబ్లీ కో కన్వీనర్ సతీష్, వార్డు అధ్యక్షులు విజయ్, రాజమల్లేష్, శంకర్, అజయ్ గౌడ్, ప్రశాంత్, అరుణ్, టోపీ శంకర్, వెంకట్ చారి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో కుక్కల బెడద

అడ్డగుట్ట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్టలోని ప్రభుత్వ స్కూల్ ముందు విద్యార్థులను కుక్కలు కరుస్తుండటంతో భయానక పరిస్థితి ఏర్పడుతోంది. కుక్కల్ని పట్టుకెళ్లేందుకు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అడ్డగట్ట ప్రభుత్వ స్కూల్ ఎదురుగా మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయం, శాస్త్రినగర్ లంబాడిబస్తీలో కుక్కల బెడద కారణంగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రయిందంటే చాలు ఈ ప్రాంతంలో కుక్కల భయంతో పిల్లలు బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొద్దిరోజుల క్రితం కుక్కలు పట్టేందుకు జీహెచ్‌ఎంసీ సిబ్బంది అడ్డగుట్టకు వచ్చి ఎక్కడా లేవని తిరిగి వెళ్లిపోయారు. శాస్త్రీనగర్‌లో ఆరేళ్ల బాలుడు, ప్రభుత్వ స్కూల్ ముందు ఆరో తరగతి చదువుతున్న బాలుడు, లంబాడిబస్తీలో ఉంటున్న ఓ వృద్ధుడిని కుక్క కాటు వేయడంతో ఆస్పత్రి పాలయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గంజాయి పట్టివేత



పోలీసుల అదుపులో నిందితుడు, స్వాధీనం చేసుకున్న గంజాయి

అమీర్‌పేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై అమీర్‌పేట ఎక్సైజ్ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇటీవల ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పటేల్ బానోత్ రూట్ వాచ్ చేస్తూ గంజాయి విక్రయించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం బోరబండ బస్టాప్‌లో బైక్‌పై అనుమానాస్పదంగా కుర్చున్న యువకుడిని అదుపులోకి తీసుకుని ద్విచక్ర వాహనాన్ని తని ఖీ చేయగా బ్యాగ్‌లో 5కిలోల ఎండు గంజాయి లభించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రహ్లాద్ గుప్తాగా గుర్తించారు. ఇతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ పటేల్ బానోత్ వెల్లడించారు. ఏ వ్యక్తి అయినా నార్కోటిక్ సబ్‌స్టెన్స్‌లను విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు మాధవరెడ్డి, గోపాల్, కానిస్టేబుల్ చారి పాల్గొన్నారు.



హుండీ ఆదాయం లెక్కిస్తున్న చేస్తున్న అధికారులు

హుండీ లెక్కింపు

సనత్‌నగర్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ హనుమాన్ మందిరంలో 50రోజుల పాటు భక్తులు స్వామివారి హుండీలో వేసిన ఆదాయం రూ.3,21,865 వచ్చినట్టు ఆలయ అధికారి శ్రీనివాస్ రాజు తెలిపారు. మొత్తం 20హుండీల్లో వచ్చిన కానుకలను బుధవారం లెక్కించారు. ఎండోమెంట్ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, శ్రీనివాస్‌గౌడ్, రవీంద్రాచార్యులు, రూపాంజల్‌శర్మ, గోపాల్‌జోషి, శివ, ప్రసాద్, సుదర్శనా చార్యులు పాల్గొన్నారు.

బీజేపీ విజయం ఖాయం

- గతంతో మోదీ ప్రభుత్వాన్ని పోల్చుకోండి
- కాంగ్రెస్ హయాంలో ఎంతో అవినీతి
- రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నాం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



కిషన్‌రెడ్డికి చిత్రపటాన్ని బహూకరిస్తున్న కార్యకర్తలు

రాంగోపాల్‌పేట్ / రెజిమెంటల్ బజార్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): అబ్ కీ బార్ చార్ సౌ పార్.... ఈ సారి కూడా కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ విజయం ఖాయమని, ఆయనే మరోసారి ప్రధాని కానున్నారని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. కార్నర్ మీటింగ్‌లలో భాగంగా బుధవారం రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో ఆయన పర్యటించారు. ముందుగా సోమసుందరం స్ట్రీట్‌లోని పార్టీ అభిమానుల ఇంటికి వెళ్ళారు. అనంతరం సమీపంలోని సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాణిగంజ్‌లోని కాబ్రా కాంప్లెక్స్‌లో రాణిగంజ్ మిని గూడ్స్ వెహికల్ యూనియన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని పాన్‌బజార్‌లోని ఏబీవీ ఫౌండేషన్ అధ్వర్యంలో నడుస్తున్న స్కిల్ సెంటర్‌ను, ఓల్డ్ బోయిగూడలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనకు మోదీ కా పరివార్ చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ... 2014 తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, గతంతో మోదీ ప్రభుత్వాన్ని పోల్చుకొని చూడాలని అన్నారు. జాతీయ రహదారులును అభివృద్ధి చేశామన్నారు. ఓఆర్ఆర్ చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని, దీనివల్ల దాని చుట్టూ టౌన్‌షిప్‌లు, కంపెనీలు ఏర్పడడంతో ఉపాధి అవకాశాలు కూడా వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో అవినీతి జరిగిందని, కానీ, ఇప్పుడు ఆ మాటే లేదన్నారు. రూ.720 కోట్ల నిధులతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను శంషాబాద్ విమానాశ్రయంలాగా అభివృద్ధి చేస్తున్నామని, అలాగే నాంపల్లి, కాచీగూడ, చర్లపల్లి రైల్వేస్టేషన్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో బీజేపీని అధికారంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుచిత్రా శ్రీకాంత్, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రవిందర్, సహ కోశాధికారి మల్లేష్, అధికార ప్రతినిధి అశ్విని, డివిజన్ అధ్యక్షులు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ వ్యాస్, యువమోర్చా అధ్యక్షులు నమన్ బన్సల్, సీనియర్ నాయకులు పి.ఎల్ . శ్రీనివాస్, అనీష్ వర్మ, దయానందరావు, మనోజ్ ఉపాధ్యాయ్, శ్రీధర్, స్వప్న పాల్గొన్నారు.

మోండా డివిజన్‌లో...

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బుధవారం మోండా డివిజన్ నాలా బజార్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం నాలా బజార్‌లో ఉన్న పురాతన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

జేబీఎస్‌లో వాటర్ బాటిళ్ల ధరలకు రెక్కలు

- వేసవి ఎఫెక్ట్‌తో పెరిగిన ధరలు
- ఎంఆర్‌పీ కంటే రూ.5-10 అదనంగా అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు



గుర్తింపులేని బ్రాండ్లతో జేబీఎస్ దుకాణాల్లో అమ్ముతున్న నీటి బాటిళ్లు

మారేడుపల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఎండలు సుర్రుమంటుండటంతో...చల్లటి నీళ్లకు డిమాండ్ పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది దుకాణదారులు జూబ్లీబస్టాండ్‌లో తాగునీటి బాటిళ్ల ఎంఆర్‌పీ రేట్ల కంటే అదనంగా రూ.5-10 ఎక్కువ చేసి అమ్మకాలు చేస్తున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే జేబీఎస్‌లోని దుకాణాల్లో వాటర్ బాటిళ్ల రేట్లు పెంచి అమ్ముతున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బస్టాండ్‌లోని పలు దుకాణాల్లో గుర్తింపుపొందిన బ్రాండ్లతో పాటూ గుర్తింపు లేని పలురకాల బ్రాండ్ల నీటి బాటిళ్లు అమ్ముతున్నారంటూ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. వేసవికాలం కావడంతో కొంత మంది ప్రయాణికులు అడిగినంత చెల్లిస్తూ వాటర్ బాటిళ్లు కొనుక్కుంటుండగా, కొంతమంది ప్రయాణికులు ఎందుకు రేట్లు పెంచి అమ్ముతున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. తాగునీటి బాటిళ్లతో పాటు దుకాణాల్లో అమ్మే ఇతర వస్తువులను ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎం.ఆర్.పీ ధరలకంటే అదనంగా వసూలు చేస్తున్న షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రోజు 50 వేల మంది ప్రయాణికుల రాకపోకలు...

జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి తెలంగాణలోని పలు జిల్లాలకు ప్రతి రోజు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజు వేలమంది రాకపోకలు సాగిస్తున్న జూబ్లీబస్టాండ్‌లో సౌకర్యాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

ఢిల్లీలో ఫొటో జర్నలిస్టులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రెస్‌క్లబ్ ఎదుట నిరసన తెలుపుతున్న ఫొటో జర్నలిస్టులు

బర్కత్‌పుర, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ఫొటో జర్నలిస్టులపై దాడులు పత్రికా స్వేచ్ఛపై దాడేనని రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు అనుమళ్ల గంగాధర్, ప్రధానకార్యదర్శి కేఎన్ హరి ఆరోపించారు. ఢిల్లీలో ఫొటో జర్నలిస్టులపై దాడిచేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్న నిరసననలను ఫొటో జర్నలిస్టులు కవర్ చేస్తుండగా ఢిల్లీ పోలీసులు అకారణంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ వద్ద ఫొటో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గాయపడిన ఫొటో జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శనలో సంఘం కోశాధికారి కె. అనిల్‌కుమార్, కార్యవర్గసభ్యులు శ్రీనివాస్, ఎండీ అలీముద్దీన్, నాయకులు జి.బాలస్వామి, సయ్యద్ మజార్, జనార్దన్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

రైలుకింద పడి మహిళ ఆత్మహత్య

బర్కత్‌పుర, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ క్వార్టర్స్‌లో నివసిస్తున్న ఉమావతి(28) వివాహమయిన తర్వాత విడాకులు తీసుకుంది. తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు చెల్లెళ్లతో కలిసి నివసిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తిచెందిన ఆమె బుధవారం బుద్వేల్-ఉందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హిందువులపై దాడులను సహించబోం : బజరంగ్‌దళ్



హనుమాన్ విజయ్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బజరంగ్‌దళ్ నేతలు

బర్కత్‌పర, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడులు, దౌర్జన్యాలను సహించబోమని బజరంగ్‌దళ్ హెచ్చరించింది. మతమార్పిడి, లవ్ జిహాద్, దేవాలయ భూముల కబ్జా, గో హత్య వంటి హిందూ వ్యతిరేక కార్యక్రమాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేసింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి పండరీ నాథ్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడారు. చెంగిచెర్ల పిట్టల బస్తీలో గిరిజనులపై ఓ వర్గం దాడిచేసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళితే బాధితులపైనే పోలీసులు దాడి చేసి రిమాండ్‌కు తరలించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చీకటి అధ్యయమని వారు ఆరోపించారు.

23న వీర హనుమాన్ విజయ్‌యాత్ర

ఏప్రిల్ 23న నగరంలో మూడు లక్షల మందితో వీర హనుమాన్ విజయ్ యాత్ర నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి హిందువు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయ్ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి వీరేశలింగం తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పబ్లిక్ టాయిలెట్స్



చెత్తా చెదారం కుప్పలతో టాయిలెట్ పరిసరాలు

పద్మారావునగర్,మార్చి 27 (ఆంధ్రజ్యోతి): బన్సిలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని కవాడిగుడా ప్రధాన రహదారికి అతి సమీపంలో సోమప్పమఠంకు చేరువలోని పబ్లిక్ టాయిలెట్స్ శిథిలావస్థకు చేరి పరిసరాలు దుర్గంధభరితంగా మారింది. ఆ దారిన పయనించే వాహనదారులు, పాదాచారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు అధికారులు గానీ, ఇటు ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకొన్న ధాఖలాలు లేవు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడా పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిథిలావస్థకు చేరిన టాయిలెట్స్ నిర్వహణ కరువై, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో మురికినీరు రోడ్లపై నిలిచి, చెత్తా చెదారం కుప్పలతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసి అధికారులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుకొంటున్నారు.

నూతన టాయిలెట్స్ ఏర్పాటుచేయాలి



అవసరమైనచోట పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న టాయిలెట్స్ శిథిలావస్థకు చేరాయి. శిథిలావస్థకు చేరిన టాయిలెట్స్ స్థానంలో కొత్తగా నిర్మించాలి.

గుంటి సత్యనారాయణ. స్థానిక బీజేపి నాయకులు

టాయిలెట్స్ పునర్‌నిర్మించి, నిర్వహణ చేపట్టాలి



శిథిలావస్థకు చేరిన టాయిలెట్స్‌ను పునర్‌నిర్మించి, జీహెచ్‌ఎంసీ నిర్వహణ బాధ్యతను చేపట్టాలి. నిర్వహణ కరువై పరిసరాలు దుర్గంధభరితంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు చేపట్టి సమస్యను సత్వరం సరిష్కరించాలి.

సత్యనారాయణ. స్క్రాప్ శాప్ నిర్వాహకుడు, సోమప్పమఠం.



వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రాన్ని అందజేస్తున్న విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామిగౌడ్ తదితరులు

టెట్ అర్హత పరీక్ష ఫీజును తగ్గించాలి

తార్నాక, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ అభ్యర్థుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) అర్హత పరీక్ష ఫీజును తగ్గించాలని కోరుతూ బుధవారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామిగౌడ్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ గతంలో టెట్ అర్హత పరీక్ష ఫీజు ఒక పేపర్‌కు రూ.200 ఉండగా, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రూ.1000కి పెంచిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల బడుగు బలహీనవర్గలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులపై ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి టెట్ అర్హత పరీక్షా ఫీజును తగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు సురేష్, రాజేందర్, బద్రి, రాజశేఖర్, మహష్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు

- చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు

బౌద్ధనగర్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజన్ జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన రైల్వేస్థలంలో అక్రమ పార్కింగ్ కథనానికి స్పందించారు. బుధవారం జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ ప్రాంతాన్ని ఆయన సందర్శించి రైల్వే అధికారులతో మాట్లాడారు. రైల్వేస్టేషన్ వద్ద వాహనాలు పార్కింగ్ చేయటానికి కొద్దిపాటి స్థలాన్ని మల్కాజగిరి మనోజ్ఞ ఎంటర్‌ప్రైజెస్ వారికి ఈ-వేలం ద్వారా మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ ఇచ్చారని తెలిపారు. పార్కింగ్ ఇచ్చిన ప్రాంతం వద్ద పార్కింగ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించామన్నారు. పార్కింగ్ స్థలాన్ని అనుకుని చాలా మంది అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నట్లు గుర్తించామని వారికి చలానాలు వేసి, వాహనాలను తీసివేయాలని వాహన యాజమానులకు తెలిపామన్నారు. ప్రధాన రోడ్డు పక్కన ఏర్పాటుచేసిన ఇనుపరాడ్లును తీసివేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపామన్నారు. రైల్వేవారు కాంట్రాక్టర్‌కు కేటాయించిన స్థలంలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని, రోడ్డుకిరువైపుల అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే క్రేన్ ద్వారా వాహనాలను తొలగిస్తామని సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు.

టీఎస్ ఎప్‌సెట్‌కు ఏపీలో పరీక్షా కేంద్రాల పెంపు

హైదరాబాద్ సిటీ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్‌కు ఆంధ్రప్రదేశ్‌లో పరీక్షా కేంద్రాలను పెంచినట్లు అధికారులు తెలిపారు. టీఎస్ ఎప్‌సెట్‌కు ఈ ఏడాది ఏపీలో పరీక్షా కేంద్రాలను భారీగా తగ్గించడంపై 'ఎప్‌సెట్‌కు ఏపీలో తగ్గిన పరీక్షాకేంద్రాలు' శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి టీఎస్ ఎప్‌సెట్ ఉన్నతాధికారులు స్పందించారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎప్‌సెట్‌కు ఏపీలో తగినన్ని పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయాలని, ఏపీ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సెట్ నిర్వహణ బాధ్యత చేపట్టిన జేఎన్‌టీయూ అధికారులను ఆదేశించారు. ఏపీలోని విశాఖపట్నం జోన్ పరిధిలో విజయనగరం, విజయవాడ జోన్ పరిధిలో మచిలీపట్నం, గుడ్లవల్లేరు, గుంటూరు జోన్ పరిధిలో నర్సరావుపేట, తిరుపతి జోన్ పరిధిలో మదనపల్లి, కర్నూలు జోన్ పరిధిలో నంద్యాల, అనంతపురం పట్టణాల్లో అదనంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏపీ అభ్యర్థుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు అవసరమైతే మరో 10 వేలమంది అభ్యర్థులకు సరిపడేలా మరికొన్ని పరీక్షాకేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి ఉంచాలని టీసీఎస్ సిబ్బందికి జేఎన్‌టీయూ అధికారులు సూచించారు. కొత్త పరీక్షాకేంద్రాల ఏర్పాటుతో సుమారు 8,500 మంది అభ్యర్థులు వారి నివాస ప్రాంతాలకు సమీపంలో పరీక్షా కేంద్రాలను ఎంచుకునేందుకు వీలు ఏర్పడింది. పరీక్షా కేంద్రాలను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అక్కడి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లా కాశినగర్‌కు చెందిన సౌజన్య(37) అవివాహిత. గడిచిన కొన్ని సంవత్సరాలుగా బేగంపేట బీఎస్ మక్తాలో నివాసముంటూ ఓ ప్రైవేట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇటీవల స్వస్థలానికి వెళ్లొచ్చింది. ఇంట్లో నుంచే పనిచేస్తోంది. మంగళవారం ఆమె సోదరుడు చైతన్య పలుమార్లు ఆమె మొబైల్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. అనుమానంతో సమీపంలో ఉండే స్నేహితుడికి ఫోన్ చేసి విషయాన్ని తెలుపగా ఆతను వెంటనే ఆమె ఉంటున్న ఇంటికి వెళ్ళాడు. పలుమార్లు ఆమెను పిలిచినా, ఫోన్ చేసినా, తలుపు తట్టినా స్పందించలేదు. స్థానికులతో కలిసి బలవంతంగా తలుపులు తెరవగా ఆమె చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే పోలీసులకు, చైతన్యకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బుధవారం నగరానికి చేరుకున్న మృతురాలి సోదరుడు చైతన్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఆమె స్వస్థలానికి తరలించారు.

భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి

పంజాగుట్ట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): భవనంపై నుంచి పడి మేస్త్రి మృతి చెందాడు. ఈసంఘటన మంగళవారం రాత్రి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ షరీఫ్, స్థానికులు డిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని కాకినాడ వెల్లంగి ప్రాంతానికి చెందిన ఎస్.రాజు(37) కుటుంబ సభ్యులతో కలిసి కొంతకాలం క్రితం నగరానికి వలసొచ్చాడు. ఖైరతాబాద్ గాంధీనగర్‌లో ఉంటూ మేస్త్రి పనిచేస్తున్నాడు. ఎప్పటిలానే మంగళవారం ఎల్లారెడ్డిగూడలోని తిరుమల అపార్ట్‌మెంట్‌లో పనికి వెళ్లాడు. ఎనిమిదో అంతస్థులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. తలకు, శరీరంలోని వివిధ భాగాల్లో గాయాలు కాగా స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. న్యాయం చేయాలని మృతుడి కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. మృతిడి తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సికింద్రాబాద్‌లో సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

అడ్డగుట్ట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మధ్యరాత్రి ఒంటరిగా వెళ్తున్న వ్యక్తుల నుంచి సెల్‌ఫోన్ దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ పిస్తా హౌజ్‌లో పనిచేస్తున్న రోషన్ కుమార్ గుప్త ఈనెల 23న మధ్యరాత్రి డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద వెనుక నుంచి ఆటోలో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు వచ్చి తన సెల్‌ఫోన్ కాజేసి పారిపోయారు. వెంటనే బాధితుడు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో వరుస ఫిర్యాదులు రావడంతో గోపాలపురం పోలీసులు ఈనెల 25న రాత్రి సమయంలో చిలకలగూడ చౌరస్తాలో వాహనాల తనిఖీలో భాగంగా ఆటోలో ఉన్న జగద్గిరిగుట్టకు చెందిన కొంగటి జాన్సన్(20), అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ సోహెల్(20)లపై అనుమానం రావడంతో ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించడంతో సెల్‌ఫోన్ దొంగతనాలు చేస్తామని నేరం ఒప్పుకున్నారు. ఈ ఇద్దరే కాకుండా మరో ఐదుగురు గ్యాంగ్‌లో సభ్యులుగా ఉన్నట్లు విచారణలో తేలింది. ఈ గ్యాంగ్ సభ్యులు సికింద్రాబాద్ క్లాక్ టవర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, బాలనగర్, ఫతేనగర్ బ్రిడ్జి, బాలానగర్, బేగంపేట్ ఏరియాలో సెల్‌ఫోన్ దొంగతనాలు చేస్తామని విచారణలో వెల్లడి కావడంతో మరో ఐదుగురు నిందితుల కోసం పోలీసులు వాకబు చేస్తున్నారు. నిందితుడిలో ఒకడైన కొంగటి జాన్సన్ 2012లో పోక్సో కేసులో జైలుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక సెల్‌ఫోన్‌తో పాటు సైబరాబాద్ ఏరియాలో దొంగలించిన ఐదు సెల్‌ఫోన్‌లను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.